# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 340 పేజీలు - 6 బుధవారం 30 అక్టోబర్ 2024

## టిడిపిలో చేరిన బాబు మోహన్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29:** మాజీ మంత్రి, నటుడు బాబు మోహన్ సొంత గూటికి చేరుకున్నారు. టిడిపిలో సభ్యత్వం తీసుకున్నట్టుగా సోషల్ మీడియాలో ఫొటోను షేర్ చేశారు. తెలంగాణలో టిడిపి బలోపేతం దిశగా అడుగులు వేస్తోంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా అడ్‌హక్ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపడుతోంది. మంగళవారం బాబు మోహన్ అందోల్ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వం తీసుకున్నాడు. బాబు మోహన్ నటుడిగా ప్రయాణి చేసిన అనంతరం టిడిపిలో చేరి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టాడు. చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా కూడా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో టిఆర్ఎస్ నుంచి ఎంఎల్ఎ టికెట్ రాకపోవడంతో బిజెపిలో చేరారు. బిజెపి నుంచి అందోల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం ఆయన బిజెపి నుంచి టిడిపిలో చేరారు.



# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

- మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు
- దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి
- తప్పు చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్పు
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు' అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా. భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది..

వివరాలు 2లో





# 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

- పథాకాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఢిల్లీ, బెంగాల్లో అమలు చేయకపోవడంపై విచారం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్29:** దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం అందు బాటులోకి వచ్చింది. 'ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన' కింద తీసుకొచ్చిన ఈ సదుపాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. ధన్వంతరి జయంతి, తొమ్మిదో ఆయుర్వేద దే సందర్భంగా ఈ పథకానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, గర్భిణులు, చిన్నారుల వ్యాక్సినేషన్ కోసం ఉద్దేశించిన యూ-విన్ పోర్టల్ ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు కోట్లమంది సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అంచనా. ఆయుష్మాన్ కార్డు ఉన్న వృద్ధులు కుటుంబ ప్రాతిపదికన ఏటా రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందుతారు. దీనికింద దరఖాస్తు చేసుకున్న వృద్ధులకు కొత్త

వివరాలు 2లో

# 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం దిశానిర్దేశం
- ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నవంబర్ 6 వ తేదీ నుండి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో అన్నింటినీ చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మంగళవారం సచివాలయం కేంద్రంగా జరిగిన అన్ని జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా నుండి పాల్గొన్నారు. ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల కేంద్రాల నుండి రాష్ట్ర మంత్రులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ (సీతక్క),

వివరాలు 2లో

## ప్రజావాణికి 588 దరఖాస్తులు రాక

2లో

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం
- దేవుళ్లపై ఒట్టేసి..మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం
- అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- వనపర్తి సభలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/వనపర్తి,అక్టోబర్ 29 :** నాపై ఎన్ని కేసులు పెట్టినా.. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ముఖ్యమంత్రిని ఎగవేతల రేవంత్‌రెడ్డి అని పిలుస్తానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. కొత్త పథకాలు రాలేదని.. పథకాలు బంద్ పెడుతున్నడని విమర్శించారు. బతుకమ్మ చీరెలు లేవు.. కేసీఆర్ కిట్లు లేవు.. చెరువుల్లో చేప పిల్లలు లేవు.. బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంది కనుక ఆ మాత్రం అయినా చేస్తున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో అనేక హామీలు ఇచ్చారని.. ఒక్కటైనా అమలు అవుతుందా? అని ప్రశ్నించారు. అయితే,

వివరాలు 2లో

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



2లో

# యువత తలచుకుంటే అద్భుతాలు

- రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి



వివరాలు 2లో

# 3లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారులు

వివరాలు 2లో

## రేవంత్‌తో క్రీడకారులు వంశీ, హరికృష్ణల భేటీ

- ఇరువురిని అభినందించిన సిఎం రేవంత్

## డబుల్ ఇళ్ల పేరుతో ఘరానా మోసం

- 15 మంది లక్షలు కాజేసిన దుండగుడు

## ప్రజావాణికి 588 దరఖాస్తులు రాక

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 588 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 221, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 98, విద్యుత్ శాఖ కు సంబంధించి 84, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సంబంధించి 126, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## 3లక్షలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన అధికారులు

**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్ 29 :** రాష్ట్రంలో అవినీతి అధికారులపై ఏసీబీ ఉక్కుపాదం మోపుతోంది. వివిధ పనులు కోసం వచ్చే వారి అవసరాలను ఆసరాగా చేసుకుని ఇష్టం వచ్చినట్లుగా లంచాలు దండుకుంటు న్నారు. అలాంటి అధికారులపై ఎసిబి కన్నేసి కటకటాల వెనక్కి నెడుతోంది. ఈ క్రమంలోనే మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరో ఇద్దరు అవినీతి అధికారులు అడ్డంగా దొరికి పోయారు. కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాల ఏవో ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఓ వ్యక్తి నుండి రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## రేవంత్‌తో క్రీడకారులు వంశీ, హరికృష్ణల భేటీ

**- ఇరువురిని అభినందించిన సిఎం రేవంత్**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మొడెం వంశీ కలిసారు. అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున బంగారు పతకం సాధించిన భద్రాచలంకు చెందిన వంశీ తనకు వచ్చిన పతకాన్ని సిఎంకు చూపారు. ఇటీవల జరిగిన సౌత్ ఆఫ్రికా కామన్ వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ లో వంశీ గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా వంశీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ పెంటాల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు వచ్చిన మెడల్స్‌ను సిఎంకు చూపగా ఆయన అభినందించారు.

## యువత తలచుకుంటే అద్భుతాలు

**- రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

## డబుల్ ఇళ్ల పేరుతో ఘరానా మోసం

**- 15 మంది లక్షలు కాజేసిన దుండగుడు**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 29 :** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట భారీ మోసానికి పాల్పడ్డారు. 15 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట వేణుగోపాల్ దాస్ అనే కేటుగాడు కుచ్చు టోపీ పెట్టాడు. కేపీహెచ్‌బీ కాలనీలో 15 మంది బాధితులను అతను మోసం చేశాడు. ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్షన్నర రూపాయల నుంచి రెండున్నర లక్షల రూపాయల దాకా వేణుగోపాల్ వసూలు చేశాడు. కిలీ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన నకిలీ తాళాలు బాధితులకు ఇచ్చి నిందితుడు బోల్తా కొట్టించాడు. తాళాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్దకు వెళ్లిన బాధితులకు భారీ షాక్ తగిలింది. అసలైన లబ్దిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర ఉండటంతో బాధితులు విస్తుపోయారు. మోసపోయామని తెలుసుకొని లబోదిబోమంటూ కేపీహెచ్‌బీ పోలీసులను బాధితులు ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు బాధితులు పిర్యాదు చేశారు. నిందితుడు వేణుగోపాల్‌ను వెంటనే అరెస్ట్ చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరిపించాలని బాధితులు పోలీసులను వేడుకున్నారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్ వివరించారు. మూసీ కోసం భూములిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్ల అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

## 70 ఏళ్లు పైబడ్డ వారికి ఆయుష్మాన్ భారత్

(మొదటి పేజీ తరువాయి)

కార్డులు అందిస్తారు. ఇప్పటికే ఆయుష్మాన్‌భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ.5 లక్షల అదనపు కవరేజీ లభిస్తుంది. కుటుంబంలో 70 ఏళ్లపైబడిన వారు ఇద్దరు ఉంటే వారికి సగం, సగం ప్రయోజనం వర్తిస్తుంది. ప్రైవేటు వైద్యఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందు తున్నవారూ రూ.5 లక్షల ప్రయోజనం పొందొచ్చు. పథకంలో లబ్ది పొందేందుకు పీఎంజేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను ఢిల్లీ , పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని అన్నారు. ఢిల్లీ, పశ్చిమబెంగాల్‌లో 70 ఏళ్లు దాటిన వారికి సేవలందించ లేకపోతున్నందుకు వారికి తాను క్షమాపణలు చెప్పుకుంటున్నానని అన్నారు. ఆయుష్మాన్ యోజనలో ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు చేరలేదనీ, రాజకీయ వృత్తికి సంబం ధించిన అడ్డుగోడల కారణంగా వారికి తాను సేవ చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రజల ప్రయోజనాలను రాజకీయాల కోసం పణంగా పెట్టడం మానవత్వం అనిపిం చుకోదని హితవు పలికారు. వైద్య చికిత్స కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్ముకున్న సందర్భాలు గతంలో చాలానే ఉండేవని, తీవ్రమైన వ్యాధుల విషయంలో అయితే చికిత్సకు అయ్యే ఖర్చు వింటేనే పేద ప్రజ లు వణి కిపోయే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. పేద ప్రజలను వైద్యం చేయించుకోలేని నిస్సహా యత నుంచి బయటకు తీసుకురావాలనే ఆలోచన నుంచే ఆయుష్మాన్ బారత్ పథకం పుట్టిందని చెప్పారు.

## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దేవుడి మీద ఒట్లు అడిగితే తిట్లు అంటూ విమర్శలు గుప్పించారు. తిట్లతో పాటు కేసులు కూడా పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ, చంద్రబాబు, వైఎస్ మీద పోరాటం చేసినోళ్లమని గుర్తు చేశారు. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదివేల మంది స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద రైతులు ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి నిదర్శనమన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నడు చెయ్యలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో పంద్రాగస్టు వరకు చేస్తామని మాట తప్పారన్నారు. ఈయన చెబితే నమ్మరని దేవుళ్ల మీద ఒట్లు వేసిండని.. కురుమూర్తి, జోగులాంబ అమ్మవారు, లక్ష్మీనరసింహస్వామిపై ఒట్లు వేసి మాట తప్పారని హరీష్ రావు మండిపడ్డారు. రూ.45వేలకోట్లని.. రూ.29వేలకోట్లు అని.. రూ.17వేల కోట్లు చేసినట్లుగా ప్రచారం చేశారన్నారు. సగం మందికి సైతం రుణమాఫీ కాలేదన్నారు. కేసీఆర్ అందరికీ రైతుబంధు ఇస్తే నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగవేశారన్నారు. పాలకుడు దేవుళ్లపై ఒట్లుపెట్టి మాట తప్పితే రాష్ట్రానికి అరిష్టం అవుతుందని తాను దేవుడి దగ్గరకి వెళ్లానన్నారు. ప్రజల్ని కాపాడు.. పాపాత్ముడిని క్షమించమని వేడుకున్నానన్నారు. దానికి కూడా నా మీద కేసులు పెట్టారన్నారు. మోసం చేసినవు నీ పేరు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నానన్నారు. పది నెలలు అయ్యింది మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయలేదు అంటే బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెట్టారన్నారు. బిడ్డా రేవంత్ రెడ్డి నువ్వు నా మీద ఎన్ని కేసులు పెట్టినా.. నీ హామీలు అమలు చేసేదాకా నిన్ను ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి అని పిలుస్తానని స్పష్టం చేశారు. రైతుబంధు, రుణమాఫీ, బీమా పేరిట రూ.1.50లక్షల కోట్లు కేసీఆర్ రైతులకు ఇచ్చిండు కానీ రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి, సన్నాలకు అని మాట తప్పాడు డెడ్‌లైన్, పేపర్ హెడ్‌లైన్ మారినయన్నారు.గతంలో వనపర్తిని వలసల వనపర్తి అనేవారని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక బుద్ధారం బ్రాంచ్ కెనాల్, ఘనపురం తవ్వించామన్నారు. కేసీఆర్‌తో వలసల వనపర్తిని వరికోతల వనపర్తి అయ్యిందన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజ్ తెచ్చారన్నారు. వనపర్తిని సరస్వతి నిలయం చేసింది నిరంజన్ రెడ్డేనన్నారు. జీవో29 తెచ్చి ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు రాకుండా చేస్తున్నడు అన్యాయం అంటే పిల్లల ఈపులు పగల కొడుతున్నడని అన్నారు. ముఖ్యమంత్రిగా సమస్యలు పరిష్కరించడంలో ఫెయిల్ అయ్యారని.. పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారు. అన్ని వర్గాలు ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కరెంట్ బిల్లులు పెంచవద్దని కోట్లడితే పెంచలేదని అన్నారు. బీఆర్ఎస్ పోరాటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మెడలు వంచి రైతుబంధు ఇప్పిస్తానన్నారు. మహిళలకి 2500 మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు, వ్యవసాయ కూలీలకు చెప్పినట్లు హామీలు ఇవ్వాలన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ భవన్‌లో లీగల్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. 480 మందికి స్టే తెచ్చామన్నారు. అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని హరీష్‌రావు హెచ్చరిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్‌రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీష్‌రావు నిలదీశారు. పత్తి రైతులకు మద్దతు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ ప్రభుత్వం మెడలు వంచుతామని హరీష్‌రావు వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల బాకీ పడిందని అన్నారు. పోరాటాలతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

## 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ జూపల్లి కృష్ణారావు, శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్. హరీష్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం మన సమాజంలో సమానత్వాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ లక్ష్యం మేరకు రాష్ట్రంలో వివిధ జాతుల సామాజిక, ఆర్థిక, ఆదాయ విద్యా, రాజకీయ స్థితిగతులను తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే మనం మన సమాజంలో సమానత్వం కోసం విధానాలను రూపొందించగలమని ఆయన అన్నారు. రాష్ట్రంలో సామాజిక సర్వే ఈ ఉదాత్తమైన లక్ష్యాన్ని సాకారం చేసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లుగా మీ అందరికీ ప్రాధాన్యత ఉన్నదని, తమతమ జిల్లాలో లక్షలాది మంది ప్రజానీకానికి న్యాయం చేసేందుకు మీ సేవలు ఒక ప్రాతిపదికగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్లు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు ఎన్యుమరేటర్లుగా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించించడం, ప్రతి ఎన్యుమరేటర్‌కు ఎన్యుమరేషన్ బ్లాక్ మ్యాప్, గృహ సర్వే షెడ్యూల్, ఎన్యూమరేటర్స్ మాన్యువల్ అందే విధంగా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎన్యుమరేటర్లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలని, వారికి కేటాయించిన సర్వే షెడ్యూల్‌లో చేర్చబడిన 50 ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు వారికి శిక్షణ ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఎన్యూమరేటర్లు ముందుగా ఇంటి జాబితాను పూర్తి చేసి, పాఠశాల వేళల తర్వాత ప్రతిరోజూ 5-7 ఇళ్లను సందర్శించడం ద్వారా ఇంటి షెడ్యూల్‌ను ప్రారంభించాలని, సర్వేలో నిర్వహణను పటిష్టంగా చేపట్టి నాణ్యమైన అవుట్‌పుట్ పొందడానికి అవసరమైన సమయాన్ని కేటాయించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందికి ఆకర్షణీయమైన వేతనం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సర్వే ను నిర్వహించడంలో క్షేత్ర స్థాయిలో గ్రామాలు, పట్టణాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సర్వే నిర్వహణపై ప్రతి రోజు పర్యవేక్షక సిబ్బందితో సమీక్ష నిర్వహించాలని అన్నారు. సర్వే గురించి టామ్ టామ్ బీట్ ద్వారా ప్రతి గ్రామంలో ప్రకటించాలని అన్నారు. సామాజిక కుల గణనను ప్రచారం చేయడానికి మీడియాను సమర్థవంతంగా ఉపయోగించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

- దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు
- పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం
- మంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/ఖమ్మం,అక్టోబర్ 29 :** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

## ఎస్సైని కలిసిన ప్రెస్ క్లబ్ నాయకులు



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 29:** దంతాలపల్లి నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీ సభ్యులు కమిటీ ఎన్నికైన సందర్భంగా మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా ఎస్సై పిల్లల రాజును కలిసి సాల్వతో సన్మానించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ దంతాలపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, గౌరవ అధ్యక్షులు దాసు, పంతం సురేందర్, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని కలిసి పరమర్శించిన వడ్డేకొతపెల్లి కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 29:** గత కొద్ది రోజుల క్రితం తొర్రూరు పట్టణంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశత్తు గాయపడిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పేదల పెన్నిధి పెద్దలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని వడ్డేకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు హైదరాబాదు వారి నివాసంలో కలిసి పరామర్శించడం జరిగినది. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దంతాలపల్లి ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న, పోలేపాక పరమేష్,శివరాత్రి సంపత్ కుమార్,దంతాలపల్లి విజయ్ కుమార్ తడకమళ్ళ రవి దంతాలపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రొబెల్‌లో ఫ్రూట్స్ డే వేడుకలు



**తొలి అక్షరం/గణపురం,అక్టోబర్ 29:** మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ మంగళవారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ క్లాస్ ల విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్ వివిధ రకాల ఫ్రూట్స్ తో పాఠశాల ఆవరణలో పేర్చి పండ్ల యొక్క విశిష్టత గురించి తెలుసుకొని వాటిని రైమ్స్ ద్వారా టీచర్లు పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ మాట్లాడుతూ... ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల పిల్లలు పెద్దల ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతిరోజు పిల్లలు పళ్ళు తినాలని పిల్లలకు సూచించారు అలాగే జంక్ ఫుడ్ వద్దు అని తినకూడదని పండ్లు మాత్రమే తినాలని సూచించారు.పాఠశాల యాజమాన్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## కందికొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ సమీక్ష



**తొలి అక్షరం/కురవి, అక్టోబర్ 29:** ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ కందికొండ దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగ కూడదు. అన్ని శాఖలు ప్రభుత్వ నిర్దేశాలను తప్పకుండా అమల్లో పెట్టాలి.కందికొండ ఉత్సవాల జాతరతో మహబూ బాబాద్ జిల్లా ఖ్యాతి జగద్వితం కావాలి.జాతర పనులు త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు. ప్రభుత్వ అధికారులు,నాయకులు పాల్గొన్నారు.



## ఓపెన్ హౌస్‌పై విద్యార్థులకు అవగాహన

- సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.10వేలు అందజేత







**తొలి అక్షరం/గణపురం,అక్టోబర్ 29:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ రేఖా అశోక్ మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్ లో శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఆయుధాలు వాటి పనితీరు ఇతర పోలీసు విధుల గురించి ఎస్ఐ విద్యార్థులకు సమగ్రంగా వివరించి ఓపెన్ హౌస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... సైబర్ క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్, డ్రగ్స్ కంట్రోల్, ట్రాఫిక్ రూల్స్, స్పీడ్ అండ్ ట్రిపుల్ డ్రైవింగ్, సీసీ కెమెరాలతో గ్రామ రక్షణ తదితర అంశాలపై పిల్లలకు వివరించారు.కుటుంబాన్ని, సమాజాన్ని పరిరక్షించడంలో విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలని ఎస్ఐ తెలిపారు. అలాగే పోలీసు శాఖలో అమరవీరుల గురించిన చారిత్రక విశేషాలను చెబుతూ విద్యార్థులను చైతన్యపరిచారు. వారి నుంచి మనం స్ఫూర్తి పొందాలి అని అన్నారు. సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలపై విద్యార్థులు కొన్ని ప్రశ్నలు అడగగా, ఎస్‌హెచ్‌ఓ అశోక్ సర్ సానుకూలంగా సమాధానమిస్తూ చిన్నారుల సందేహాలను నివృత్తి చేశారు. "పోలీసు అమరవీరుల ఉత్సవాలు" సంస్మరణ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు కోసం శ్రీ నారాయణ హైస్కూల్ యాజమాన్యం రూ.10000/-లను ఎస్‌హెచ్‌ఓకు అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవి, కరస్పాండెంట్ ఎ భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వచ్ఛందంగా డ్రగ్ టెస్ట్ చేయించుకోవాలి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 29:** పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తున్న కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలి.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్న కేటీఆర్ ను వెంటనే అరెస్టు చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజా బలాన్ని కోల్పోతున్న బిఆర్ఎస్ పార్టీ డర్టీ పాలిటిక్స్ తో ప్రజలను త్రప్పుదోవ పట్టిస్తుంది. కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట యూత్ నాయకుడు ఓరుగంటి అనిల్ కుమార్ మాట్లాడుతూడ్రగ్స్ కు బానిసలైన కెసిఆర్, కేటీఆర్ కుటుంబం, పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తున్నందున వెంటనే చట్టరిత్య చర్యలు తీసుకోవాలి.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు స్వచ్ఛందంగా డ్రగ్స్ టెస్ట్ లో పాల్గొనాలి.రాష్ట్రంలో మతకల్లోలాలకు సృష్టించే ప్రయత్నం చేస్తున్నా కేటీఆర్ ను వెంటనే శిక్షించాలి.రేవంత్ రెడ్డి పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాబలాన్నిపొందింది. తప్పుడు రాజకీయాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కెసిఆర్ కుటుంబంను పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలి.

## పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిజమే ప్రత్యాన్మయం: సిపిఎం వెంకన్న చిన్న కొర్పుల్



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో పెట్టు బడి విధానానికి సోష నిజమే ప్రత్యాన్మయం అని సి, పి, ఎం,పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య,సమ్మయ్య అన్నారు. నాగారం,చిన్నకోర్పోల్ జరిగిన సి పి ఎం పార్టీ గ్రామ మహాసభలకు ఉండ్రాజు బొడ్డుపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగిన మహాసభకు సమ్మయ్య హాజరై మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా చట్టాలు చేస్తూ ఉద్యోగ కార్మిక ప్రజలకు వ్యతిరేక చట్టాలు చేస్తున్నాయని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వ సంస్థలను ప్రవేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని అన్నారు. అందులో భాగంగానే ఎల్ ఐ సి విమానాశ్రయాలు, రైల్వేలు వీటితో పాటు అనేక ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని, మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన ఆర్ గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో అనేక సమస్యలు పరిష్కరించకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందని ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని భూక్య సమ్మయ్య హెచ్చరించారు.కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నిక. నాగారం, చిన్నకోర్పోల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం గ్రామ కార్యదర్శిగా లింగాల మల్లయ్య. బొడ్డు రవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం నాయకులు బొడ్డుపల్లి వెంకన్న ,ఉండ్రాతి రాజు పాల్గొనడం జరిగింది.

## శ్రీరామగిరి యాదిలో " సింగర్ సోమయ్య"స్మృతులు...

- వివేకానంద సాంస్కృతిక సమితి, గ్రామస్తులతో ఉన్నఅనుబంధం,జ్ఞాపకాలను గుర్తు చేస్తూ..
- నేడు సోమయ్య దశదినకర్మ






**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 29:** నెల్లికుదురు మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన సింగర్ రాపాక సోమయ్య ఇటు విద్యుత్తు శాఖ లో లైన్ మేన్ గా గ్రామంలో చేసిన సేవలు, ఆటువివేకానంద సాంస్కృతిక సమితి లో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ సోమయ్య మరణంగ్రామాన్ని విస్మయం చేసింది.విషాదములో ముంచింది.నేడు దశ దినకర్మ కార్యక్రమాలు తన స్వగ్రామంలో బొడ్లాడలోజరగనున్నాయి. సింగర్ సోమయ్య స్మృతులు గుర్తూ చేస్తూ సంస్థ సభ్యులు కళాకారులు అందించి ఘనమైన నివాళి,ఆభగవంతుడు ప్రసాదించిన వరం లాంటి నీ కంఠం ముందుగా మా గ్రామాన్ని వరించింది. మీ కంఠంతో శ్రీరామగిరి గ్రామస్తులందరినీ అలరించావు,ఈ సంస్థ కార్యవర్గ సభ్యులుగా కొన్ని ఏళ్లపాటు నీవు అందించిన సేవ సహకారం మరువలేనిది, కృష్ణ రాయకళా వేదికపైన నీవు నిలబడి తెల్లని డ్రెస్ తో నీ గోల్డ్ కలర్ ఫ్రేమ్ నల్ల కళ్లద్దాలతో మోముపై చిరునవ్వులు చిందిస్తూ పాట పాడుతుంటే ప్రేక్షకులంతా ఎంత మురిసి పోయేవారోకదా!! 40 ఏళ్ల క్రితం నీవు పాడిన పాటలు ఇప్పటికీ కొంతమంది గ్రామస్తుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉన్నాయి మిత్రమా, ముఖ్యంగా మీరు రచించి గానం చేసిన "ఇదే రామగిరి శ్రీరామగిరి... కళాకారులకు ఇది కావ్యమాల ఈ గిరి.. కళా సేవకై ఎదిగిన కళాధరుడు నిలిచిన గిరి,కులాలు ఎన్నున్న గాని కలిసి మెలిసి ఉండు గిరి,మతాలు ఎన్నున్నా గాని మానవత్వం ఉన్న గిరి, పాడి పంటలకు ఇధి పసిడి పంటలకు నిధి.అన్న పాటను విన్న ఏ శ్రీరామగిరి శ్రోతా మిమ్మల్ని మరువలేడు మిత్రమా..!! మీ పాట 40 ఏళ్ల నుండి నేటికీ తరచుగా మైక్ ద్వారా శ్రీరామగిరిలో వినపడుతూనే ఉంటుంది.. తెల తెల్లవారుతుండగా ప్రశాంత వాతావరణంలో మేఘాలను తాకినమీ పాటవిన్నఇంద్రుడు తన సభలో మీతో పాటలు పాడించుకొని వినటానికి ఇంత త్వరగా పిలిపించుకున్నాడేమో అని సరిపెట్టుకుంటున్నాం. జాతస్యహి ధ్రువో మరణం అన్న గీతాచార్యుడి శ్లోకం ప్రకారం పుట్టిన వారికి మరణం తప్పదు మరణించిన వాడికి జన్మము తప్పదు అని తెలిసినా....ఇంత త్వరగా నీ మరణ వార్త వింటామని ఏనాడూ ఊహించలేదు. కానీ మనమంతా విధి చేతిలో కీలుబొమ్మలం కదా! మళ్లీ జన్మంటూ ఉంటే మా గ్రామంలో పుట్టాలని కోరుకుంటూ ఎంతకాలమైనా మీ సేవలు మరువలేదు వివేకానంద సమితి, మీ పాటను మరువలేరు శ్రీరామగిరి శ్రోతలు. మీ ఆత్మకు శ్రీరామగిరి శ్రీరామచంద్రమూర్తి శాంతి చేకూర్చాలని, మీకు సద్గతి ప్రాప్తిస్తూ స్వర్గలోక ప్రాప్తి కలగాలని మనసారా కోరుకుంటూ.... కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తు మీ సేవలు,మీ పాటలు మరువలేని వివేకానంద సాంస్కృతిక సమితి, ఇకా సెలవ మిత్రమా.

## నవంబర్ 4న మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

- మాదిగ జేఏసి నాయకుల పిలుపు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 29:** పర్వతగిరి మండల కేంద్రంలో మాదిగ మాదిగ ఉప కులాల మండల స్థాయి సమావేశానికి వల్లందాస్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మిద్దపాక రవీందర్, జన్ను నరసయ్యలు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లోని హసన్ పర్తి మండల కేంద్రంలోని కె ఎల్ ఎన్ గార్డెన్ లో జరుగు మాదిగ మాదిగ ఉపకులాల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సును మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాదిగ జేఏసి నాయకులు మిద్దెపాక రవీందర్ జన్ను నరసయ్య లు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జన్ను రాములు, కంజర్ల మహేష్, జక్కి శ్రీకాంత్, మారపెల్లి ఎల్లయ్య, మసాని యాకుబ్, గబ్బట నరసయ్య, జంగిలి యాకూబ్ , చిన్నపాక శ్రీనివాస్, జంగిలి భాస్కర్, బోట్ల మధు, తాటికాయల నరసయ్య, వల్లందాసు,వెంకటేశ్వర్లు నరకుడు యాకయ్య, మంద కొమురయ్య కందికట్ల శైలబ్ బాబు, బొక్కల ప్రభాకర్ గడ్డం ఉదయ్, రాపాక శ్రీనివాస్ జీడీ గటయ్య, వల్లందాసు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థులు

**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 29:** నెక్కొండ మండలం పరిధిలోని రెడ్లవాడ ఆర్డీఎఫ్ (రూరల్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ) పాఠశాల నుండి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థులు నెక్కొండ మండలంలోని ఆర్డీఎఫ్ హై స్కూల్ విద్యార్థులు అండర్ 17 కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జే ఎన్ ఎస్ లో జరగబోవు ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది . బి అశోక్ 9వ, తరగతి ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్, చేరాలు, పీ ఈ టి నాగేశ్వర్ ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను పుష్పగుచ్ఛంతో అభినందించారు.



## నవంబర్ 6న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలు



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 29:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య హాజరై మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎటువంటి ఆదివారం గాని పండుగ సెలవులు గాని లేకుండా పనులు చేయడం జరుగుతుంది.మల్టీ పర్పస్ వర్కర్ విధానం వచ్చిన తర్వాత సిబ్బందిని ఇబ్బందుల పాలు చేస్తూ తీవ్ర ఒత్తిడి చేసి పనులు చేయించుకుంటున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఉద్యోగులకు పి ఆర్ సి కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ తదిత సౌకర్యాలు నోచుకోని పరిస్థితి ఉందని,గత 40 సంవత్సరాలుగా పాలకులు మారుతున్నారే తప్ప పంచాయతీ కార్మికుల బతుకులలో మార్పు రావడంలేదని పర్మినెంట్ చేయాలని ఆలోచన ఏ ప్రభుత్వాలకు లేదని కేవలం వీళ్లంతా దళితులు అనే అక్కసతో వివక్షత చూపుతూ ఈ రకంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తానని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, హామీ ఇచ్చి నేటికి పది నెలలుకా వస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అనేకమార్లు ధర్నాలు దీక్షలు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, రాష్ట్రవ్యాప్తంగా మూడు నుండి ఆరు నెలల వరకు కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది నుండి పది నెలల వరకు కూడాపెండింగ్ వేతనాలు ఉన్నాయని, ఆ వేతనాలు దసరా పండుగ సందర్భంగా గానీ దీపావళి పండుగకు గాని వేతనాలు వచ్చే పరిస్థితి లేదని పండగల పూట పస్తులు ఉంటున్నామని,ఇటువంటి దయనీయమైన పరిస్థితి ఎప్పుడు రాలేదని అందుకే రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఉద్యోగ కార్మికులు 51 జీవో సవరణ చేయాలని .మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని. వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ నవంబర్ 06 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఒక్కరోజు రిలే దీక్షలు చేస్తున్నామని నవంబర్ 12 వ తేదీన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క క్యాంపు కార్యాలయం ములుగులో ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 20 తర్వాత ఏ క్షణంనైనా సమ్మెకు పోవటానికి సిద్ధమవుతున్నామని రాష్ట్రంలోని పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పై కార్యక్రమాల్లో భాగంగా పోరాటాలను ఉధృతం చేయడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీరస్వామి, ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు,జంపాల కిరణ్,మేరుగు మదార్,గుజ్జునూరి రాజు, బస్కే శ్రీను, కనకం కృష్ణ,సింగారపు యాకయ్య, జిల్లా యాకయ్య,బోళ్ల మస్తాన్,సింగారపు కరుణాకర్,సింగారపు స్వామి, మాదారపు రాజు, బూరగాని ఆదిరెడ్డి, సింగం ఉపేంద్ర, జంజాల సబిత, పులియాల రమ,జన్ను సూరమ,ఈదునూరి నాగమ్మ,చెరుకు కల ,జన్న బుజ్జమ్మ, కురెల్లి బుజ్జమ్మ,ఈదునూరి స్వరూప,కందిక యూకలక్ష్మి,కనక,వెలిశా, ఎలీషా,వల్లందాస్ నాగేష్,సైజు పున్నం మోతవెంకన్న, అలవాల రాజకుమార్, బిర్రు లక్ష్మణ్,ఈదినూరు వెంకటేష్,బానోతు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి పొంగులేటికి సిపిఎం మండల కమిటీ వినతి




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 29:** తిరుమలాయపాలెం మండలంలో ప్రధాన సమస్యలు అయినా మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన 20054వ సర్వేనెంబర్ భూమిలో ఐటిఐ కాలేజీ మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎండిఓ ఆఫీస్ కాలు స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ఎస్బిఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని హాస్పిటల్లో ఎక్రే ప్లాంట్ జనరేటర్ స్కానర్ ఏర్పాటు చేసి హాస్పటల్ అభివృద్ధికి సహకరించాలని షాదీ ఖానా పనులు ప్రారంభించాలని రైతుల రుణమాఫీ చేయాలని కోరుతూ మంత్రి గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రిగారు చొరవ చూపి పరిష్కరించాలని ఆయన కోరారు అనంతరం మంత్రి మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్ ని రేపే స్థలం చూసి పనులు ప్రారంభించాలని ఎండిఓని ఆదేశించడం జరిగింది. మిగతా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పుల్లూరి నాగేశ్వరరావు కొలిచలం స్వామి నెరసుల వెంకటేష్ పూల బోయిన ముత్తయ్య కొమ్ము నాగేశ్వరరావు పాపిట్ల సత్యనారాయణ యాదగిరి రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్

**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 29:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించి అనంతరం ఇదే గ్రామానికి చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించిన వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, ఈ కార్యక్రమంలో కరిమిళ్ళ దుర్గారావు, జుట్టు కొండ కోటి, నాగన్న, బైరి వెంకన్న, దాడి సదానందం, మద్దెబోయిన రాజన్న, పాయిలి సత్తయ్య, ఎర్రం రమేష్, గుర్రాల సదానందం, కొంగ కట్టమల్లు, సమ్మయ్య, కుడికాల సునీల్, కన్నె హరీష్, సతీష్, బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## పాతర్లపాడులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంబోత్సవం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 29:** తిరుమలయపాలెం మండలం పాతర్లపాడు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంబోత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన పత్తి లో కోత విధిస్తే సహించబోము.వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం. ఈసంవత్సరం అధిక వర్షాలతో పత్తి పంట నష్ట పోయారు.రెండు లక్షల ఎకరాల్లో 20 టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది.తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం.మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి.ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం.ఎరైతుకు ఎక్కడ ఇబ్బంది కలగొద్దని విప్లవాత్మక మార్పులు చేసం .18వేల కోట్ల రుణమాఫీ చేసం .ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నారు.అర్హులైన రైతులందరికీ తల తాకట్టు పెట్టైన రుణమాఫీ చేస్తాం.డిసెంబర్ లోపే 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం.అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వబోతున్నాం.ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇల్లు కట్టిచారో ఇప్పుడు కూడా అలాగే ఇస్తాం.వరికి సన్నారకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము,ఇవ్వబోతున్నమ్.ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి.సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి.ఒక్క కేజీ తరుగు తీయొద్దు. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి.రైతులు పిర్యాదు చేస్తే అధికారులమీద చర్యలు తీసుకుంటాం. రైతులకు ఎక్కడ నష్టం కలుగకుండా చూడాలి.రైతుల అవసరం, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపీఎం అలివేలుమంగా ఏపీవో నరసింహారావు వ్యవసాయ శాఖ ఏడి సరిత ఏవో సీతారాం రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి భాగ్యలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ వెంకన్న మేనేజర్ ఎస్ కృష్ణమూర్తి ఇన్చార్జులు సాయి కుమార్ అరుణ్ కుమార్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ తాటికొండ కిరణ్ కొప్పుల అశోక్ బెల్లం శ్రీనివాస్ బోడ మంగీలాల్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ తిమ్మిడి వెంకట్ మేకల సైదులు తురక వేణు చిప్పరపల్లి రమేష్ పొదిల కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

## గౌడ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

- గౌడ ఉద్యోగుల సమన్వయకర్త లింగాల మహేష్ గౌడ్



**తొలి అక్షరం/మరిపెడ,అక్టోబర్ 29:** మరిపెడ మండలంలో అన్ని శాఖలలో పనిచేస్తున్న గౌడ ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో సోమవారం రాత్రి నిర్వహించినట్లు గౌడ ఉద్యోగుల సమన్వయకర్త లింగాల మహేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడులు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా కౌండిన్య పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు కౌండిన్య పరపతి సంంఘం అధ్యక్షుడిగా దోమలు లింగయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శిగా రెడ్డిమల్ల శరత్ చంద్ర గౌడ్,కోశాధికారిగా గండి కర్ణాకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్,బయగాని రామ్మోహన్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్, దోమల సత్య శ్రీనివాస్ గౌడ్,బొమ్మెర కేదారి గౌడ్, గుర్రం వెంకన్న గౌడ్,వంగి రవి గౌడ్,రజిత,స్వప్న,సుధా,సంతోషి,శైలజ,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియమక పత్రం అందజేసిన వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ అడ్వేకేట్



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 29:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియమక పత్రంను ఉద్యమ కారుల ఫోరం చెన్నారావుపేట మండల కోశాధికారి గా నర్మెట సాంబయ్య ను వరంగల్ జిల్లా ఉద్యమకా రుల ఫోరం అధ్య క్షులు నందగిరి రజినీకాంత్ చేతుల మీదుగా అందజేశారు .తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షు లు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డిరాష్ట్రఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు ఆదేశాల మేరకు నియామక పత్రం అందజేయడం జగింది. సాంబయ్య మాట్లాడుతూ మాపై నమ్మకం తో నన్ను నియమిం చిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకు లకు అంద రికి ధన్యవాదాలు తెలుపుతు ఉద్యమ కారుల కు ఎప్పుడు ఎల్లవే ళలా అందుబా టులో ఉంటూ నవంతు సహాయం చేస్తానని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగా ని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి ,వరంగల్ జిల్లా మీడియా అధికార ప్రతిని ధి నర్మె,ట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సం పేట పట్టణ ఉపాధ్య క్షులు డివిజన్ ప్రధాన కార్యద ర్శి నమిడ్ల సురేష్ , సింగారపు సు సునీల్ ,నల్లబెల్లి అధ్య క్షులు భాస్కర్ ,తీగల అశోక్ పాల్గొన్నారు.

## జయరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాదిగ జాక్ నాయకులు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 29:** రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన గారే జయరాజు గారి సోదరుడు గారే కమలాకర్ గారు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా ఈరోజు పెరికవేడు గ్రామం లో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి వారి చిత్ర పటానికి పూల మాల లతో సంతాపం తెలియజేసిన జంగిలి బాబు. మాసాని యాకూబ్. చిన్నపాక శ్రీనివాస్. వల్లందాస్ వెంకన్న. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ కార్యకర్తలకు , నాయకులకు ఆహ్వానం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 29:** తేదీ30. 10.2024 అనగా రేపు ఉదయం 10.30 నిమిషాలు తిరుమ లాయపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గారి జన్మదిన వేడుకలను నిర్వహిం చడం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయ కులు బెల్లం శ్రీనివాస్ అభిమానులు హాజరై ఈ కార్యక్ర మన్నీ విజయవంతం చేయాలని కోరుతున్న మండల కాంగ్రెస్ కమిటీ.

## గుండెపుడి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**తొలి అక్షరం/మరిపెడ,అక్టోబర్ 29:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు సూరబోయిన ఉప్పలయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అన్నారు ఈరోజు లబ్ధిదారులు అయిన ఓర శంకర్ కుటుంబ సభ్యులకు మరియు అనంతుల వెంకన్న కుటుంబ సభ్యులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా పూర్తి చేస్తాం అన్నారు అలాగే రెండు లక్షల రుణమాఫీ అయితే నేమి ఉచిత గ్యాస్ సిలిండర్ అయితేనేమి ఉచిత బస్సు ప్రయాణం అయితే నేమి ఉచిత కరెంటు అయితేనేమి ఇలా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేసింది అన్నారు అదేవిధంగా రైతులెవరూ అధైర్య పడొద్దు త్వరలోనే రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు కూడా అమలు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ శ్రీనివాస్ పెద్దపులి శ్రీను పులుసు మల్లేష్ ఓర ఉప్పలయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేఖ ప్రవీణ్ కుమార్ రేఖ నరేష్ రేఖ సురేష్ భై రోజు నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పొంగులేటి

- పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి: మంత్రి
- తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 29:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య, వైద్యంలో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి బాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కష్టపడితే ఫలితం ఉంటుందని, కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచిస్తారని, పిల్లలు, తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రయివేటు లో చదివితే మంచి డాక్టర్లు, ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని, 10 వేల మందిని ఉపాధ్యాయులుగా నియామకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్సిటీ ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం చేసుకున్నట్లు, ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకొనున్నట్లు తెలిపారు. మహేంద్రా ని చైర్మన్ గా నియమించుకొని, మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో బ్రాంచులు ఏర్పాటు చేసుకుంటున్నట్లు, రాబోయే రోజుల్లో పాలేరు లో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నారు. నియోజకవర్గం లోని 4 మండలాల్లో హైస్కూలు కు 2 లక్షల చొప్పున 8 లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8, 9, 10, ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవత్సరం 4వ తరగతి చదివే బాలిక 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తామని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏం చేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్, నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిదని, ప్రతి హైస్కూల్ లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరి ఉండాలని, ఆ దిశగా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ, మెరుగైన బోధనతో సేవలందించి, విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపీఎం అలివేలుమంగా ఏపీవో నరసింహారావు వ్యవసాయ శాఖ ఏడి సరిత ఏవో సీతారాం రెడ్డి తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం బి విజయకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ తాటికొండ కిరణ్ కొప్పుల అశోక్ బెల్లం శ్రీనివాస్ బోడ మంగీలాల్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ తిమ్మిడి వెంకట్ మేకల సైదులు తురక వేణు చిప్పరపల్లి రమేష్ పొదిల కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం అభినందనీయం: తొర్రూరు సిఐ జగదీష్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) అక్టోబర్ 29:** తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొరూరు సిఐ జగదీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ జగదీష్ ప్రారంభించి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వామ్యులు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా తన పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తృప్తినిస్తుందని చెప్పారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ముందు కూర్చొని నిరసన తెలిపిన గిరిపురం వాసులు



**తొలి అక్షరం/మరిపెడ,అక్టోబర్ 29:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్ వద్ద గత 2 నెలల నుంచి గిరిపురం X రోడ్డు లోపలికికి బస్సుల రాకపోకలు రావడం ఆపేశారు బై పాస్ ద్వారా వెళ్ళడం జరుగుతుంది. మేము వారం రోజుల క్రితమే మహబూబాబాద్ ,సూర్యాపేట RTC డోపో మేనేజర్ గార్లతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది. వారు కూడా సానూకూలంగా స్పందించి యధావిధిగా బస్సు లోనికి వచ్చే విధంగా చేస్తాము అని చెప్పారు. వారం రోజులు దాటింది బస్సు X రోడ్డు లోపలికి రావట్లేదు , అదేవిధంగా బై పాస్ ద్వారా వెళ్ళడం జరుగుతుంది ఇందు మూలంగా గ్రామస్తులకు, చూట్టూ దాదాపు 6 గ్రామాలు,10 తండా వాసులు ఈ యొక్క రోడ్డు మార్గం ద్వారా మహబూబాబాద్, సూర్యాపేట, హైదరాబాద్ ఇతర పట్టణాలకు తరుచూ ప్రయాణం చేస్తుంటారు ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతూ బై పాస్ కి వెళ్ళి బస్సుల కొరకు గంటల కొద్ది నిలబడి ఎదురుచూస్తూ,కనీస నీడకు నిల్చుందాం అనుకున్న ఒక చెట్టు నీడ కూడా లేకుండా.. ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యమో RTC అధికారుల నిర్లక్ష్యమో తెలియడం లేదు ఏది ఏమైనా యధావిధిగా మా గిరిపురం X రోడ్డుకి బస్సు రాకపోకలు జరగలన్నది మా యొక్క అంతిమ పోరాటం గతంలో రోడ్డు గుంటలు ఏర్పడితే మరమత్తులు చేయించి, చుట్టూ అడ్డుగా ఉన్న చెట్లను కూడా తొలగించడం జరిగింది గిరిపురం X లోనికి రాకుండా.. బై పాస్ ద్వారా వెళ్తున్న బస్సును ఆపి.. యధావిధిగా X రోడ్డు లోపలికి బస్సు రావాలని బస్సుకీ అడ్డంగా కూర్చోని నిరసన తెలిపుతున్న గిరిపురం గ్రామ యువకులు బాదావత్ జనార్ధన్ ,పట్ల వంశీ,సైదులు,యాకుబ్ తదితరులు ఉన్నారు.

# 70 ఏళ్లు దాటితే ఉచితంగా రూ. 5 లక్షల ఆరోగ్య బీమా ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌ను అందరూ సద్వినియోగపరచుకోవాలి

- సరస్వతి వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం పర్వతగిరి బొబ్బల ప్రతాపరెడ్డి, బండి రజనీకాంత్ యాదవ్









**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 29:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి 70 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ ఉచితంగా రూ. 5 లక్షల ఆరోగ్య బీమా కవరేజీని అందించే ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య స్కీమ్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సామాజిక ఆర్థిక పరిస్థితి సంబంధం లేకుండా అందరికీ ఈ స్కీమ్ వర్తిస్తుంది. ధన్వంతరి జయంతి, 9వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ఏబీ పి- పిఎం - జై పథకాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ. ఈ స్కీమ్ ద్వారా ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు గల వృద్ధులందరికీ ఆరోగ్య బీమా కవరేజీని లభిస్తుంది. మరియు 9వ, ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా 70 ఏళ్లు పైబడిన వారి కోసం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని గత నెలలోనే కేంద్రం ప్రకటించి ప్రస్తుతం అధికారికంగా అమలు చేయడం జరుగుతుంది. **వివరాలు:** ఈ యొక్క పథకాన్ని లబ్ధిదారులు ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఏబీపీఎంజేఏవై పథకం ద్వారా లబ్ధి పొందడానికి, పీఎంజయ్ పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేయవచ్చు. పీఎంజయ్ పోర్టల్‌లో 'యామ్ ఐ ఎలిజిబుల్' ట్యాబ్‌పై క్లిక్ చేస్తే బెనెఫిషరీ .అంహ .గవర్నమెంట్ .ఇన్ అనే వెబ్‌సైట్‌కి రీడైరెక్ట్ అవుతారు. అక్కడ క్యాప్చా, మొబైల్ నంబర్, ఓటీపీ నమోదు చేయాలి. ఆ తర్వాత కేవైసీ కోసం వివరాలు నమోదు చేసి, ఆమోదం కోసం చూడాలి. ఆయుష్మాన్ కార్డు సిద్ధమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే బీమా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్‌లో నమోదైన వయసు ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ధ్రువీకరణ పత్రాల్లో ఆధార్ సరిపోతుందని కేంద్రం ఇటీవల విడుదల చేసిన లేఖలో తెలిపింది. **వివరాలు సంబంధిత బీమా ఎంపికలు** సీజీహెచ్ఎస్, ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్‌స్కీం, ఆయుష్మాన్ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ పథకాల కింద ఉన్న వయోవృద్ధులు కూడా ఈ రూ. 5 లక్షల ప్రయోజనం పొందవచ్చు. ప్రైవేటు వైద్య ఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్న వారు కూడా ఈ ఉచిత ఆరోగ్య బీమా పథకంలో భాగస్వామ్యం చేసుకోవచ్చు. ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల సీనియర్ సిటిజన్ల ఆరోగ్య సంరక్షణ మెరుగుపడుతుంది. పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరికీ సమానంగా ఆరోగ్య బీమా పొందే అవకాశం కల్పిస్తుందని బండి రజనీకాంత్ యాదవ్ తెలిపారు.

# రిటైర్డ్ లైన్ మెన్ సోమయ్య మరణం చాల బాధాకరం..

- మాజీ జడ్పీటీసి హెచ్ వెంకటేశ్వర్లు..
- లైన్ మెన్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు..



**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 29:** మండలంలోని బొడ్లడా గ్రామానికి చెందిన రిటైర్డ్ లైన్ మెన్ రాపాక సోమయ్యఅకాల మరణంచాల బాధాకరమని మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు విచారం వ్యక్తం చేశారు. మంగళ వారం సోమయ్య మరణ వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళిచిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని,కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులను కలసి పరామర్శించిన వారిలో నెల్లికుదురు గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఆకులకొమురెల్లి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సట్ల యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులు పనులకు శంకుస్థాపన






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 29:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో చెరువు కట్ట మరమ్మత్తులు పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వారితోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ బీరోలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి గుండ రఘురాం రెడ్డి షేక్ జాన్ బాబు పొదిలా కుమార్ కమటం లక్ష్మణ్ గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శించిన పొంగులేటి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 29:** ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన జల్లిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ ముత్తయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వారితో పాటు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ గారు రమసహాయం నరేష్ రెడ్డి గారు మదనపల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు పోట్ల కిరణ్ తాటికొండ కిరణ్ మేకల సైదులు ఉన్నారు.

## జర్నలిస్టుల అభ్యున్నతికై కృషి చేయాలి

**• టియుడబ్ల్యూజే (ఐ జేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**







**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 29:**ప్రెస్ క్లబ్ బాధ్యులు జర్నలిస్టుల అభ్యున్నతికై కృషి చేయాలన్నారు.ఇటీవల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏరా నాగి వెంకన్న. ప్రధాన కార్యదర్శి యాకయ్య. కోశాధికారిగ గణేష్ మంగళవారం శ్రీ వెంకటేశ్వర ఆలయ పరిధిలో ఫంక్షన్ హాల్ లో శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ బాధ్యులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కాకుండా జర్నలిస్టుల అందరి సమస్యల పట్ల హక్కుల సాధనకై పోరాడాలన్నారు. యువ జర్నలిస్ట్ మురళి సమర్ధవంతంగా పనిచేసి జర్నలిస్టుల, ప్రజల మన్నలను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జర్నలిస్ట్ వెల్ఫేర్ హౌసింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెల్లి శ్రీహరి , జిల్లా ఉపాధ్యక్షులు రావూరి ప్రశాంత్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రియాజ్ పాషా, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొండ బత్తిని రవికుమార్ సాగర్. సిహెచ్ శ్రీనివాస్. గౌని ఉపేందర్. సిహెచ్ సంతోష్. ఆనంద్. మధు. సంతోష్. ఉపేందర్. కాశయ్య. పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సిఐ కె.జగదీష్ జన్మదిన వేడుకలు

**• శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు,మండల ప్రజలు**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),అక్టోబర్29:**తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని మంగళవారం తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో తొర్రూర్ సిఐ కె.జగదీష్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో సత్కరించారు. అదేవిధంగా సిఐకి ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐ కె జగదీష్ మాట్లాడుతూ..తనకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు ఎనగందుల సంతోష్ కుమార్, మహబూబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా సహా కార్యదర్శి,పల్లె వాణి రిపోర్టర్ జలకం శివకుమార్,తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో రిపోర్టర్ పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల నియంత్రణ పెంపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**• జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్**











**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్29:** భూగర్భ జలాల నియంత్రణ పెంపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలనీ జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్ అన్నారు.భూగర్భ జలాల నియంత్రణ పెంపు పై మంగళవారం,కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు, విద్యార్థిని, విద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేముల సురేష్ మాట్లాడుతూ....నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జలాలు శాఖ, షేర్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో వర్షపు నీరును ఎలా నిల్వా చేయాలి,ఇండ్లలో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిశ్రమల్లో, ఇంకుడుగుంతలు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరికీ బాధ్యతయుతంగా వ్యవహరించాలని కోరారు.చెక్ డ్యాంల నిర్మాణం,వర్షపు నీటి ప్రవాహం కట్టల నిర్మాణం,చెయ్యాలని,చెట్లు నాటడం ద్వారా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనీ, నీరు ను వృదా చేయకుండా అందరికీ చైతన్యం కల్పించడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పరిరక్షణ కు సంబంధించి వ్యాసరచన పోటీలు, సైన్స్ ఫెయిర్స్, తదితర పోటీ కార్యక్రమాలు, నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రజిత,సాంబయ్య,సుధాకర్,కృష్ణమోహన్, సుబ్బారావు వనిత,హార్టికల్చర్,వ్యవసాయ,ఇరిగేషన్,పంచాయతీరాజ్,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ ఐసియు అంబులెన్స్ సేవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్29:** వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ లో వెంటిలేటర్ తో కూడిన నూతన బ్రెయిన్ స్ట్రోక్ ఐసియు అంబులెన్సు సేవాలను ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి అంబులెన్స్ సేవలను ప్రారంభించారు.ఈ సంధ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మెడికవర్ హాస్పిటల్ వారు అత్యాధునిక సాంకేతికతో బ్రెయిన్ స్టోక్ ఐసియు అంబులెన్స్ సేవలు అందించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు.పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) అనేది మనిషిని తెలియకుండానే కుంగదీసే ప్రమాదకరమైన వ్యాధి అని అప్పటి వరకు ఆరోగ్యంగా కనిపించే వ్యక్తిని అకస్మాత్తుగా వికలాంగ మార్చటమే కాక కొన్ని సందర్భాల్లో




ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.మహిళలతో పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మద్యం తాగడం,పొగతాగడం వంటి చెడు అలవాట్లు మరియు దీర్ఘకాలిక వ్యాధులు,మధుమేహం,అధిక రక్తపోటు,స్థూలకాయం వంటి సమస్యల వల్ల పక్షవాతం వచ్చే అవకాశం ఉంది.కాబట్టి వయసు పెరిగే కొద్దీ తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, మెడికవర్ వైద్యులు డా.ఓం ప్రకాష్, డా.సంజయ్,డా.తెలుగు రామకృష్ణ,డా.ప్రియాంక, డా. ప్రదీప్, డా.లక్ష్మి దీపక్,డా.నవీశ్వర్,డా.నమ్రతా, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**• నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ • సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి • సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి • సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్29:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయ వంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొద లగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సంధ్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ,కుల సర్వే)నిర్వహణ విధి విధానా లను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయ,కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని,తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని,అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని,సిఆర్పీ,గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని,ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10శాతం ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు.సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని,ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, జడ్పీ సీఈవో పురుషోత్తం,జడ్పీ నర్మద, సిపిఓ సుబ్బారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు,డిఎఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పురపాలక సంఘాల కమిషనర్లు,శాంత కుమార్,రవీందర్, వేంకటస్వామి, నరేష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మేప్మా పిడి ,ఎంపీడిఓలు తదితరులు పాల్గొన్నారు.




## మద్దెల భవానికి ఉస్మానియాలో సన్మానం చేసిన విద్యార్థి సంఘాలు

**తొలి అక్షరం/మంచిర్యాల జిల్లా, అక్టోబర్ 29 :** మంచి ర్యాల జిల్లాకి చెందిన (POW) మహిళా నాయకురాలు మద్దెల భవానికి బహుజన సాహిత్య అకాడమీ వారు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ హ్యూమన్ లీడర్షిప్ అవార్డును అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో పలు విద్యార్థి సంఘ నేతలు మద్దెల భవాని ఘనంగా సన్మానించారు. తమ యొక్క జీవిత ఉద్యమాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బద్రి అన్న,డిబిఎస్ ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,డిబిఎస్ ఏ ప్రశాంత్ చిన్న, ఎస్ ఎస్ ఫ్ స్టేట్ సెక్రటరీ బాన్సవాడ వేదాంత్ మోర్య, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు మిట్టపల్లి రాధిక, ప్రదీప్ మాసాని, సాయికుమార్ చెన్నూరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

